RNI NO. TELTEL/2022/83470

●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## విద్యుత్ శాఖలో ఇష్టారాజ్యం

**నల్లగొండ, మార్చి 8, మన సాక్షి**

నల్గొండ జిల్లా డివిజనల్ విద్యుత్ శాఖ అస్తవ్యస్తంగా మారింది. అధికారులు సమయపాలన పాటించడం లేదు. ఫీల్డ్ విజిట్ పేరుతో ఇష్టారాజ్యంగా విధులకు వస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన రైతులు, తన వినియోగదారులకు నిరీక్షణ తప్పడం లేదు. నల్లగొండ విద్యుత్ సబ్ డివిజన్ ఉద్యోగులు కార్యాలయానికి వచ్చి సంతకం చేసి వెళ్తున్నారని సొంత పనులు చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. డివిజన్ కార్యాలయంలో పనిచేసే ఒక ఉద్యోగి కార్యాలయంలో ఉదయం సంతకం చేసి ఎల్ఐసి ఆఫీసులో పనిచేస్తున్నాడని అతని శ్రీమతి ఎల్ఐసి ఏజెంట్ కావడంతో ఎల్ఐసి కార్యాలయంలో రోజంతా గడుపుతూ విద్యుత్ ఉద్యోగులు ఇతర పరిచయస్తులతో పాలసీలు చేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ శాఖలో ఆయన చేసిన పాలసీలే ఎక్కువ ఉన్నాయని బలవంతంగా

### ప్రైవేట్ పనులు చేసుకుంటున్న ఉద్యోగి

పాలసీలు చేయిస్తారని పాలసీలు చేయకుంటే ఇబ్బందులు పెడతాడని ఆరోపణలు ఉన్నాయి . వేతనం విద్యుత్ శాఖలో తీసుకుంటూ ఎల్ఐసి లో పనిచేస్తున్నాడని సీనియర్ ఉద్యోగి కనుక పై అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.




**డి ఈ ప్రసాద్ రావు వివరణ**

**15 రోజుల క్రితమే స్టాఫ్ అందరికీ మీటింగ్ పెట్టి డ్యూటీ కరెక్ట్ చేయాలని వార్నింగ్ ఇచ్చామని, సమయపాలన పాటించాలని ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ఎవరైనా డ్యూటీ సరిగ్గా చేయకుంటే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.**

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :175 | సోమవారం 09 మార్చి 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

# 'తీన్'మార్ తిరంగా
# మళ్లీ భారత్‌దే టీ20 ప్రపంచకప్

## ఫైనల్లో న్యూజిలాండ్‌పై ఘనవిజయం

**గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌లూ గెలిచినా ఏదో ఆందోళన.. ఆ ఆందోళనను నిజం చేస్తూ సూపర్-8లో ఓ పెద్ద జట్టు ఎదురవగానే షాక్.. ఆ షాక్ నుంచి తేరుకుని సెమీస్ చేరినా.. ఆపై సెమీస్‌లోనూ గెలిచినా.. ఫైనల్ ముంగిట ఎక్కడ లేని టెన్షన్! ఆ టెన్షన్‌కు కారణాలు ఎన్నో!**





టోర్నీలో ఏ మ్యాచ్‌లోనూ మన జట్టు సాధికారికంగా ఆడలేదు.. భారీ అంచనాలు పెట్టుకున్న కొందరు ఆటగాళ్లు తీవ్రంగా నిరాశపరిచారు.. మన జట్టు అతి కష్టం మీద సెమీస్‌లో గెలిస్తే, ప్రత్యర్థేమో పెను విధ్వంసం సృష్టించి ఫైనల్ చేరింది.. ఆ జట్టుపై టీ20 ప్రపంచకప్‌లో గెలిచిన చరిత్రే లేదు టీమ్ఇండియాకు.. వరుసగా రెండోసారి ఏ జట్టూ కప్పు గెలిచిన, సొంతగడ్డపై ఏ జట్టూ ఈ ట్రోఫీని అందుకున్న చరిత్ర కూడా లేదు.. అన్నిటికీ మించి ఫైనల్ వేదిక అహ్మదాబాద్ మన జట్టుకు ప్రస్తుత టోర్నీలోనే కాదు.. 2023 వన్డే ప్రపంచకప్ తుది పోరులోనూ చేదు జ్ఞాపకాలను మిగిల్చిన వేదిక! మనకు, ట్రోఫీకి మధ్య ఇలా ఎన్నో అడ్డుగోడలు! కానీ ఆదివారం రాత్రి ఆ అడ్డుగోడలన్నింటినీ అదిరిపోయే ఆటతో బద్దలు కొట్టేసింది టీమ్ఇండియా. టోర్నీ ఆరంభం నుంచి కోరుకుంటున్న సాధికారిక, సమష్టి ప్రదర్శనను అంతిమ సమరంలోనే బయటకు తీసింది ఆతిథ్య జట్టు. సంజు శాంసన్ మళ్లీ దంచేశాడు.. అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఆడేశాడు.. ఇషాన్ కిషన్ కూడా అదరగొట్టేశాడు.. శివమ్ దూబె ఆఖర్లో శివమెత్తాడు.. బౌలింగ్‌లో బుమ్రా, అక్షర్ పటేల్ రెచ్చిపోతే.. మిగతా వాళ్లూ తలో చేయి వేశారు. ఇంకేముంది.. నరేంద్ర మోదీ స్టేడియంలో ఒకేసారి ఎన్నో అద్భుతాలు ఆవిష్కృతమయ్యాయి. టీ20 ప్రపంచకప్‌ను నిలబెట్టుకున్న, సొంతగడ్డపై ఈ ట్రోఫీని అందుకున్న, మూడుసార్లు పొట్టి కప్పును ముద్దాడిన తొలి జట్టుగా టీమ్ఇండియా చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీకి ముందువరకు తొమ్మిది టీ20 ప్రపంచకప్‌లు జరిగితే.. ఒక్కసారీ ఆతిథ్య జట్టు విజేతగా నిలవలేదు. తొలిసారి ఈ ఘనత సాధించింది టీమ్ఇండియానే.

**వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టు భారతే. టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు అభినందనలు. అసాధారణ నైపుణ్యం, పట్టుదల, సమష్టి కృషిని ఈ గొప్ప విజయం ప్రతిబింబిస్తుంది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**




## 'కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటాం'

హైదరాబాద్: ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల పనులపై సమీక్ష చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో సీఎం రేవంత్ నాయకత్వంలో కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. ఆ నీటిని ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు అందిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయి తెలంగాణ ఏర్పడిన తర్వాత అత్యదిక వరి సాగు ఈ ఖరీఫ్ పంటలో వచ్చింది. కృష్ణా, గోదావరి బేసిన్‌లలో అత్యధిక సాగు పంటలు పండాయి. ఇరిగేషన్ విషయంలో ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం. అన్ని ప్రాజెక్టులపై రివ్యూ చేశాం. ప్రాజెక్టులకు భూ సేకరణను జూన్ 2 లోపు 5 వేల కోట్ల తో కంప్లిట్ చేస్తాం. పాలమూరు – రంగా రెడ్డి ప్రాజెక్టుకు నిధుల అంశాన్ని చర్చించాం. పాలమూరు ను 90 శాతం చేశామని గత పాలకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రూ. 55 వేల కోట్ల ప్రాజెక్టులో రూ. 27 వేల కోట్లు ఖర్చు చేస్తే అది 90 శాతం అయినట్లు..?, వారి హయాంలో నే పాలమూరు అంచనాలు రూ. 84 వేల కోట్లకు పెంచారు. రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి నీరు ఇవ్వలేదు.పాలమూరు ప్రాజెక్టును జూరాల నుంచి శ్రీశైలంకు షిఫ్ట్ చేయడం వల్ల తీరని అన్యాయం జరిగింది. 2028 డిసెంబర్ లోపు అన్ని ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తాం' అని తెలిపారు.

### ప్రభుత్వ సంస్థలను రాజకీయ కమీషన్లకు అడ్డగా మారిస్తే చూస్తూ
## ఊరుకోం

సింగరేణి ఓవర్ బర్డెన్ (ఓబీ) టెండర్లలో రేవంత్ రెడ్డి సర్కార్ సాగిస్తున్న దోపిడీ ఆధారాలతో సహా బట్టబయలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తెలిపారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రజల ఆస్తిని ఎలా లూటీ చేస్తుందో బీఆర్ఎస్ బయటపెట్టిందని అన్నారు. బీఆర్ఎస్ అడుగడుగునా నిలదీయడంతోనే శ్రీరాంపూం టెండర్ ఫైనాన్షియల్ బిడ్ల అసలు బాగోతం బయటపడిందని అన్నారు.టెక్నికల్ బిడ్ అయిన తర్వాత కూడా ఫైనాన్షియల్ బిడ్ ను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడుసార్లు ఎందుకు వాయిదా వేశారని నిలదీసి సింగరేణి కార్మిక లోకాన్ని బీఆర్ఎస్ పార్టీ చైతన్యపరిచిందని హరీశ్‌రావు తెలిపారు. ఆ నిరంతర ఒత్తిడికి తలొగ్గి, ఎట్టకేలకు సిండికేట్ ప్రమేయం లేకుండా పారదర్శకంగా బిడ్లు తెరిచేసరికి.. ఈ టెండర్ ఏకంగా మైనస్ 12 శాతం (--12%) కు క్లోజ్ అయిందని పేర్కొన్నారు.




# విద్యార్థినులకు ఈ-స్కూటీలు

**దిల్లీలో యమున, ఉత్తర్‌ప్రదేశ్‌లో గంగానదుల ప్రక్షాళన చేపట్టారు. మరి మూసీని ఎందుకు అభివృద్ధి చేయకూడదు? వద్దనే వాళ్లను నేను ఒక్కటే అడుగుతున్నా.. మీరు మొత్తం ప్రాజెక్టే వద్దంటున్నారా? నిర్వాసితులకు సరైన సహాయం అందించాలంటున్నారా? ఏమిటనేది స్పష్టత ఉండాలి. సీఎం**




**వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో తీపికబురు**

**ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలపై ఫిర్యాదు చేయడానికి సంస్థలున్నట్లే.. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు కథనాలపై ఫిర్యాదు స్వీకరించడానికి ఒక వేదికను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. దీనికి చట్టబద్ధత కల్పిస్తాం. వచ్చే శాసనసభ సమావేశాల్లో చర్చిస్తాం. మీరు సూచనలు, సలహాలివ్వండి. ఫీల్డ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు తేడా లేదు. అందరికీ అన్ని అవకాశాలు కల్పిస్తాం. మహిళా దినోత్సవం సందర్భంగా మీకు ఇళ్ల పట్టాలపై త్వరలో ఒక శుభవార్త వినిపిస్తా. చట్టంలో సమస్య రాకుండా మీకు అవకాశం ఇవ్వాలన్నది మా ఆలోచన. ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జర్నలిస్టులకు ఒక మంచి కాలనీ నిర్మించాలనే ఆలోచన ఉంది.**

హైదరాబాద్: త్వరలోనే కాలేజీ విద్యార్థినులకు ఈ-స్కూటీలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. "ప్రజాప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసింది. రాష్ట్రంలో అతివల రక్షణకు కమిటీలు వేస్తాం. కార్పొరేట్ కార్యాలయాల్లోనూ ఈ విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకుంటాం. వారికి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తాం. దేశంలోనే మహిళా ప్రాధాన్య రాష్ట్రంగా గొప్ప పేరు, గుర్తింపు తెచ్చుకుందాం" అని సీఎం పిలుపునిచ్చారు. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా ప్రజాభవన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రాన్ని మెరుగుపరచడంలో మహిళా జర్నలిస్టుల సహకారం అవసరమని సీఎం కోరారు. 164 మంది మహిళా జర్నలిస్టులకు ఒక్కొక్కరికీ రూ.25 వేల విలువ చేసే కూపన్‌లను అందజేసి.. జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, మహమ్మద్ అజారుద్దీన్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, వేం నరేందర్‌రెడ్డి, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సీహెచ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "సోనియాగాంధీ సంకల్పంతో తెలంగాణ ఏర్పడింది. రాష్ట్రంలో మహిళలకు సరైన గుర్తింపునివ్వాలని మా ప్రభుత్వం భావిస్తోంది. అందుకే మంత్రివర్గంతోపాటు ఉన్నతాధికారులు, కలెక్టర్లు, ఎస్పీలుగా ఎక్కడ ఏ అవకాశమొచ్చినా.. అతివలనే నియమిస్తున్నాం.మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంతో వారికి వివిధ రంగాల్లో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నాం. ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డి హైదరాబాద్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. కానీ అది సరిపోదు. టోక్యో, సింగపూర్, న్యూయార్క్‌లతో పోటీపడాలనుకుంటున్నాం. మూసీ రివర్ ఫ్రంట్‌పై 13న పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వబోతున్నాం. గాంధీ విగ్రహం కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ విగ్రహం వ్యయం రూ.70 కోట్లు. అక్కడ గాంధీ విజ్ఞాన మందిరంతో కలిపి మొత్తం ఖర్చు రూ.200 కోట్లు కూడా కాదు. ఇలాంటి వాస్తవాలను మహిళా జర్నలిస్టులు ప్రజలకు చెప్పాలి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సమాచార పౌర సంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక. చిత్రంలో కె.శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అజారుద్దీన్, అనిల్‌కుమార్ యాదవ్



## బెంగాల్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయంపై ప్రధాని మోదీ (ావీ ఛీఱతీవఅఎతీఱ వీశీఎఱ) స్పందిస్తూ.. టీఎంసీ (ువీజ)పై మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్ము బెంగాల్‌కు వెళ్తే సత్కరించడానికి బదులు..ఆమె పాల్గొనే కార్యక్రమానికి అక్కడి ప్రభుత్వం అనుమతివ్వలేదన్నారు. ఇటువంటి చర్యలతో మమత ప్రభుత్వం రాష్ట్రపతిని మాత్రమే కాకుండా భారత రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని అన్నారు. ద్రౌపదీ ముర్ము ఎంతో కష్టపడి దేశంలోని అత్యున్నత స్థానానికి ఎదిగారని మోదీ పేర్కొన్నారు. మురికి రాజకీయాలు చేసే తృణమూల్‌కు బెంగాల్ ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. త్వరలో జరగనున్న బెంగాల్ ఎన్నికల్లో విజయం సాధించేది భాజపానేనని ధీమా వ్యక్తం చేశారు.

**ప్రొటోకాల్ ఉల్లంఘనపై కేంద్రం సీరియస్.. వివరణ ఇవ్వాలని ఆదేశం**

మరోవైపు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగానే తప్పుడు ఆరోపణలు చేస్తోందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు.



# మహిళలకు వందనాలు !

భారతీయ సంస్కృతిలోనే స్త్రీలకు అత్యంత గౌరవం ఉంది. అనాదిగా స్త్రీని పరమ పూజ్యనీయంగా చూసే వారు. అందుకేనేమో మన ఇతిహాసంలో మహిళనే ఎక్కువగా గౌరవించేవారు. సతీ అనసూయ, సతీ అరుంధతి, సీత, సావిత్రి, ద్రౌపది ఇలా గౌరవప్రదమైన స్థానాల్లో స్రీలు ఉండేవారు. అమ్మవారిగా కూడా కాళీ, లక్ష్మీ, సరస్వతి, దుర్గా ఇలా పూజలు నిర్వహించేవారం. నదులకు కూడా గంగా, యమున, సరస్వతి, గోదావరి, కృష్ణ, పేర్లతో గౌరవించుకున్నాం. ఇంతటి ఉత్కృష్టత కలగిన మన చరిత్ర నుంచి మనం పక్కకు తప్పుకున్నామా అన్న బాధ కలుగుతోంది. స్త్రీని స్త్రీగా కాకుండా ఆటవస్తువుగా, భోగవస్తువుగా చూస్తున్న తీరుకు తలదించుకోవాలి. స్త్రీకి ఇప్పుడు గౌరవంగా చేస్తున్నందుకు సిగ్గుపడాలి. యత్రనార్యంతు పూజ్యంతే.. అన్న ఆర్యోక్తికి భిన్నంగా మన ప్రవర్తన, మన నడత మారడం ఆందోళనకరం. ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవారుల జరుపుకుంటున్నా మార్పులు రావడం లేదు. సమాజంలో మృగాళ్లు విజృంభిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం కూడా ఓ కారణం. మన సమాజం గతంలో ఇచ్చిన గౌరవాన్ని మళ్లీ పునరుద్దరించుకోవాల్సి ఉంది. మహిళలకు అన్నరంగాల్లో పెద్దపీట వేసేలా ప్రతిన తీసుకోవాలి. ఏటా అంతర్జాతీయ దినోత్సవాలను కాకుండా నిత్యం మనమంతా మహిళలను గౌరవించేలా మన సమాజాన్ని మార్చుకోవాలి. మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సౌవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ఓ వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుంది. తల్లి మొదలు, చెల్లి, భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోకగా చేయగలదు. ఆమెలోని




గొప్పదనం ఏంటంటే ఓ వైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘంలోనూ ఎన్నో పాత్రల్లో బాధ్యతగా ఇమిడి పోతోంది. సమాజంలో మగవారితో సమానంగా టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి వందశాతం వాటికి న్యాయం చేస్తుంది. అంతెందుకు యుద్ధరంగంలోనూ మహిళ సమర్థంగా తన బాధ్యతలను నిర్వహిస్తోంది. అంటే ఆమెకు ప్రోత్సాహం అందిస్తే ..ఎంతటి పాత్రను అయినా అవలీలగా పోషించే శక్తి మహిళ సొంతం. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశాన్నంటాయి. వీటన్నింటికి ప్రతీకగా ప్రపంచంలోని మహిళల కోసం 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'ని ఏర్పాటు చేశారు. ముందుకాలంతో పోల్చితే రోజురోజుకి మహిళలు ముందుకు సాగుతున్నారు. దేశ ఆర్థికాభివృద్ధిలో వారి పాత్ర కీలకం. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. ఈ రోజున వారు సాధించిన విజయాలకి గుర్తుగా వారిని గౌరివించే రోజు. నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. తమ అద్భుత తెలివి, ఆలోచించే విధానంతో రోజురోజుకి పురోగతి సాధిస్తున్నారు.

1909 ఫిబ్రవరి 28న జాం న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరిసా మల్కెయిల్ నగరంలోని రెడీమెడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణచివేతని ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతని చూసి ముగ్ధులైన అమెరికన్ సోషలిస్ట్ నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సిన అవసరం ఉందో చెప్పారు. కానీ, ఆ టైమ్‌లో ప్రత్యేకమైన రోజుని అనుకోలేదు. ఈ నేపథ్యంలో 1975, 1977లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐరాస నిర్వహించింది. సంస్థ సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున మహిళల హక్కులని కాపాడి, వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడి ఉంది. లింగ సమానత్వాన్ని జరుపుకుంటారు. ఈ రోజున వివిధ రంగాల్లో విజయాలు సాధించిన మహిళల్ని గుర్తించి వారికి గౌరవిస్తారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం. ఇక ఈ రోజున ప్రత్యేకమైన కొన్ని రంగుల దుస్తులు కూడా ధరిస్తారు. ఎక్కువగా ఊదారంగు(పర్పుల్), ఆకుపచ్చ, తెలుపు రంగుల వస్త్రాలని ధరిస్తారు. ఇక్కడ పర్పుల్ అంటే ఊదా రంగా న్యాయ, గౌరవానికి సూచనగా, ఆకుపచ్చ రంగు హోమిని ఇస్తుంది. ఇక తెలుపు స్వచ్ఛతకి సూచనగా ధరిస్తారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ దేశానికి, సంస్థ, సంఘానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా దీనిని జరుపుకుంటారు. అమ్మ, గురువు, అక్క, చెల్లి,భార్య, ఇలాంటి ఎన్నో ముఖ్య పాత్రలు పోషిస్తున్న వారందరికీ ఈ రోజున కృతజ్ఞతలు అదే విధంగా అభినందనలు తెలపడం మన బాధ్యత. విధి. దీని వల్ల వారు అందించిన సేవలని మీరు గుర్తించినట్లుగా అవుతుంది. అందుకే మనమంతా మాతృమూర్తి అయిన స్త్రీలను గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇంటినుంచే ఈ ఆచారం రావాలి. సమాజంలో ఆమె గౌరవాన్ని కాపాడాలి. అప్పుడే మన సంస్కృతిని ముందుకు తీసుకుని పోగలం. అంతేగాకుదు మహిళ లేకుంటే మనుగడ లేదని, సృష్టి లేదని గుర్తించాలి.

# అన్నిరంగాల్లో ఏఐ విప్లవం





ఏఐని అంది పుచ్చుకోవడంలోనూ ముందంజలో మహిళ

న్యూఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు ప్రపంచాన్ని,పని వాతావరణాన్ని సమూలంగా మారుస్తున్నది. అన్నిరంగాల్లో తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుత తరుణంలో... భారతదేశం లోని మహిళా ఉద్యోగులు ఏఐని స్వీకరించడంలో పురుషులతో సమానంగానే కాకుండా, వారి కంటే ముందున్నారని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్ నెట్‌వర్క్ అయిన 'లింక్డ్ఇన్' తాజా పరిశోధనలో వెల్లడైంది. తమ వ్యాపారాలను మరింత విస్తరించడానికి వీరు 'ఏఐ ఆధారిత ఆటోమేషన్', స్మార్ట్ వర్క్‌ఫ్లోలు మరియు డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇస్తూ.. తమ సంస్థల్లో 'డిజిటల్ పరివర్తన'కు నాంది పలుకుతున్నారు. దీనిపై లింక్డ్ఇన్ కెరీర్ ఎక్స్‌పర్ట్, ఇండియా సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరాజితా బెనర్జీ మాట్లాడుతూ.. 'భారతదేశంలోని మహిళా ఉద్యోగులు ఏఐ సాధనాలను ఉపయోగించడంలో బలమైన విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నప్పటికీ.. లేబర్ మార్కెట్ వాస్తవ పరిస్థితులు మాత్రం కాస్త నిరాశజనకంగానే ఉన్నాయి. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలో మహిళా కార్మికుల భాగస్వామ్యం ఇప్పటికీ 28.1శాతంతో చాలా తక్కువగా ఉంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి కేవలం సాంకేతికత ఒక్కటే సరిపోదు. అయితే ఇక్కడో ప్రోత్సాహకరమైన విషయం ఏమిటంటే... ఇప్పటికే విధుల్లో ఉన్న అనేక మంది మహిళలు ఏఐ పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మరింత ఉత్పాదకతను సాధించే సాధనంగా వారు ఏఐని చూస్తున్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలకు అవసరమైన ఏఐ నైపుణ్యాలను వారు వేగంగా అందిపుచ్చుకుంటున్నారు. పనిలో తమ ప్రభావాన్ని మరింత స్పష్టంగా చూపించడానికి, నాయకత్వ పాత్రల్లో ఎదగడానికి మహిళలకు ఏఐ ఒక బలమైన సాధనంగా ఉపయోగపడుతుంది,' అని అన్నారు. లింక్డ్ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలోని మహిళా నిపుణుల్లో 90 శాతం మంది... కార్యాలయాల్లో ఏఐ సాధనాలను ఉపయోగించడం పట్ల తాము పూర్తి విశ్వాసంతో ఉన్నామని చెప్పారు. ఇది పురుషుల కంటే ఎక్కువ. అంతేకాకుండా, ఏఐ సామర్థ్యాలను పెంపొందించుకోవడంలో కూడా మహిళలు మరింత చురుకుగా ఉన్నారు. తమ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవడానికి 35 శాతం మంది మహిళలు చురుకుగా ఏఐ నైపుణ్యాలను నేర్చుకుంటుండగా, పురుషుల్లో ఈ సంఖ్య 29 శాతంగా మాత్రమే ఉంది. ఈ సానుకూల ధోరణి కేవలం కార్యాలయాలకే పరిమితం కాలేదు. వ్యాపారవేత్తల విభాగంలో కూడా... తమ కంపెనీల వృద్ధిపై పురుషుల కంటే మహిళా వ్యవస్థాపకులు అత్యంత సానుకూలంగా ఉన్నారు. వేగంగా మారుతున్న పరిస్థితులను ఎదుర్కొంటున్న మహిళా నిపుణులకు, ఏఐని స్వీకరించడం అనేది ఒక కెరీర్ అడ్వాంటేజ్ మాత్రమే కాదు.. వారు కోరుకునే కెరీర్ వైపు పయనించడానికి ఇది ఒక తోడ్పాటుగా గుర్తించాలి.

## 20వ శతాబ్దంలో మహిళా దినోత్సవానికి బీజం
## మహిళల సమానత్వం కోసం జరిగిన పోరాటం

న్యూఢిల్లీ: మార్చి 8 మహిళలకు అంకితమైన రోజు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారు. మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ.. లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధిస్తున్నారు.. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. స్త్రీ కుటుంబానికి కళ్ళు, ఇంటికి దీపం ఇల్లాలు.. ఒకప్పుడు నాలుగు గోడలకే పరిమితమైన మహిళలు నేడు అన్వేషించని రంగం లేదు. మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా నిలుస్తున్నారు. తాను ఎంచుకున్న రంగంలో తమదైన ముద్ర వేస్తూ విజయాలు అందుకుంటున్నారు. తాము ఎవరికీ తీసిపోనని నిరూపించుకుంటున్నారు. వివిధ రంగాలలోని మహిళలు సాధించిన విజయాలను గుర్తించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైంది. ఈ దినోత్సవ వేడుకలు ఉత్తర అమెరికా, యూరప్‌లోని కార్మిక ఉద్యమాల నుంచి ఉద్భవించాయి. మొదటి జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ, 1909 జరుపుకున్నారు. 1908లో న్యూయార్క్‌లో జరిగిన వస్త్ర కార్మికుల సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యూయార్క్‌లో సోషలిస్ట్ మహిళలు, వస్త్ర కార్మికులు తక్కువ పని గంటలు, అధిక వేతనాలు, ఓటు హక్కును డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అలా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అవును యూరోపియన్ కార్యకర్తలు మహిళలకు ప్రత్యేక రోజును కేటాయించాలని ప్రచారం ప్రారంభించారు. తమ ఓటు హక్కును డిమాండ్ చేశారు. అంతేకాదు సమాన వేతనం, పని హక్కుల కోసం నాయకత్వం వహించారు. ఈసారి ఈ ర్యాలీలలో పది లక్షల మందికి పైగా పాల్గొన్నారు. తరువాత 1910లో కోపెన్‌హాగన్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశంలో క్లారా జెట్కిన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతిపాదించారు.

# సేవకు సెల్యూట్.. ప్రఫుల్ దేశాయ్ మార్గ్ గా రోడ్డు

## - కరీంనగర్ లో నూతన ఒరవడికి శ్రీకారం

**కరీంనగర్,మార్చి 08,మన సాక్షి :**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అలుగునూరు 8వ డివిజన్‌లో ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఐఏఎస్ ప్రఫుల్ దేశాయ్‌కు గౌరవంగా స్థానిక ప్రజలు ఒక రోడ్డుకు ఆయన పేరును నామకరణం చేయడం ద్వారా కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99లో భాగంగా ఆదివారం అలుగునూరులో కొత్త రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ (ఐఏఎస్), 8వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలుగునూరు ప్రాంతంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ గణపతి ఆలయం వరకు నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ డివిజన్‌లో రోడ్లు, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎనిమిదవ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసే అధికారులను గౌరవించే కొత్త సంప్రదాయానికి ఇది నాంది పలికిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకం

**రామసముద్రం,మార్చి 08,మన సాక్షి:**



సృష్టికి మూలమైన మహిళలకు సలాం కొడుతున్నామని, మహిళలకు అన్ని విధాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రత తో పాటు వారి అభ్యున్నతికి అండగా నిలిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఆదివారం స్థానిక సి.టీ కళ్యాణ మండపం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాజంపేట సబ్ కలెక్టర్ భావన ఐఏఎస్,కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ ఎర్రగుంట్ల, స్థాయి లోకేష్ తో కలిసి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు.అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో పథకాల ద్వారా మహిళల చేతుల మీదుగానే కుటుంబం నడిచేలా పథకాలు ప్రవేశపెట్టి భరోసా కల్పించామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అంతకముందు రాజంపేట సబ్ కలెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ ప్రభుత్వ అధికారులతో కలిసి వివిధ శాఖల ఏర్పాటుచేసిన పలు రకాల స్టాళ్లను చమర్తి జగన్ మోహన్ రాజు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**నాచారం,మార్చి 08,మన సాక్షి:**

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భావన గౌడ్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవ పురస్కరించుకొని నాచారం రాఘవేంద్ర నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భావన గౌడ్ స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారు శ్రీకాంత్ గౌడ్, రాజు, శ్రీకాంత్ గౌడ్, ఫసియుద్దీన్, రాజు నాయక్, కృష్ణ రెడ్డి, అశ్వథామరెడ్డి, బాబు రావు, కిషోర్, లత, రాధ, స్థానిక మహిళలు పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

**నాచారం,మార్చి 08,మన సాక్షి:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం, హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి మహిళా కార్మికులకు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చీరల పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని చీరలను పంపిణీ చేశారు.అనంతరం పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధిపథం లోకి మహిళలను నడిపిస్తున్న దేశాప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, గంధమల్ల గోపి,డివిజన్ ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్,రమేష్, బాలకృష్ణ, సురేందర్, శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, పోతగాని విజయలక్ష్మి, మహిళా మోర్చ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ అనితరెడ్డి, మహిళా మోర్చ డివిజన్ అధ్యక్షురాలు మంజుల వాణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం వేడుకలు

**రాజేంద్రనగర్,మార్చి 08,మన సాక్షి:**



మహిళలకు గౌరవం లభించిన చోట విజయం వెల్లివిరుస్తుంది. ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపం, ఒక స్ఫూర్తి ప్రదాత అని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏర్వ సత్య నారాయణ ట్రస్ట్ మాజీ చైర్మన్ కాశీగారి యాదగిరి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్ సహకారంతో, నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి. భారతమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, వందేమాతరం గీతంతో కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళల చేత కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.చిత్రలేఖన పోటీల ద్వారా చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీసి, విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన మహిళలను శాలువా, షీల్డ్‌లతో సత్కరించి, వారి పట్టుదలకు గౌరవాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు కొంపల్లి జగదీష్, నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమార స్వామి, గోంత్యాల శ్రీనివాస్ నాయకులు వెంకటేష్, గుమ్మడి కుమార్, రాము యాదవ్, యాదగిరి భాస్కర్, ట్రస్ట్ ప్రతినిధులు రాపోలు సత్యయ్య, దొంత రాజు, సామల యాదయ్య, క్లబ్ సభ్యులు రమేష్ రెడ్డి, హేమలత, స్వప్న, ఆడికే శ్రావణి గుర్రం తిరుపతమ్మ,వందలాది మంది మహిళలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వార్డు సభ్యులకు ముగిసిన మొదటి విడత శిక్షణ

**కంగ్టి, మార్చి 08, మన సాక్షి:**



ఐదు రోజులుగా కంగ్టి మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీవో లక్ష్మణ్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఎంపివో తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు. అనతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఓటీలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు ఉన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**రామసముద్రం,మార్చి 08,మన సాక్షి:**

రామసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ డిప్యూటీ ఎంపిడిఓ ముందుగా మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో లతీఫ్ ఖాన్, గఫూర్ మండలప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్ లు రుక్మిణమ్మ గెవన్న మహిళామూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పివి వాక్సిన్

**జహీరాబాద్, మార్చి 08,మన సాక్షి:**



సెర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పి వి వ్యాక్సిన్ పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్ల వయసున్న ఆడ పిల్లలందరూ హెచ్ పి వి వాక్సిన్ తీసుకోవాలన్నారు హెచ్పివి వ్యాక్సిన్ వలన సెర్వైకల్ క్యాన్సర్ ను నివారించడానికి,బాలికల భవిష్యత్తు ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా డాక్టర్ లను, నర్సులను ,సిబ్బందిని శాలువాలతో సత్కరించి, వారు ప్రజలకు అందిస్తున సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, హోతి బి గ్రామ సర్పంచ్ మచ్చేందర్, జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ లు గౌస్ గోరి,జహీద్ అలీ,మహిపాల్ యాదవ్ ,జాకీర్, పట్టణ యూత్ అధ్యక్షులు కళ్లెం రవి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శివప్ప,నాయకులు విశ్వేశ్వర్,శివకుమార్ స్వామి , దశరథ్, హాశం, అలీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**అందోలు, మార్చి 08,మన సాక్షి:**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని యువజన కాంగ్రెస్ మండల నాయకులు అరవింద్ అన్నారు. ఆదివారం బిజిలీపూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 33 విద్యార్థులకు ఉచితంగా టీషర్టులను పంపిణీ చేశారు. ఇటీవల పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు విద్యార్థులకు గల క్రీడా ఆసక్తిని గురించి యువ నాయకుడు అరవింద్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన క్రీడలకు సంబందించిన టీ షర్టులను ఉచింతంగా అందజేస్తానని ఇచ్చిన హామీ మేరకు గ్రామస్తులతో కలిసి ఉచిత టీషర్టుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. క్రీడలు ఆడటంలో సరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతను కల్పిస్తుందన్నారు. ఉచితంగా టీషర్టును పంపిణీ చేయడం పట్ల విద్యార్థులు అరవింద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాసేవయే లక్ష్యంగా సేవా కార్యమాలను నిర్వహించడం పట్ల యువ నాయకుడు అరవింద్‌కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఇటీవల ఆయన సతీమణి ఆరగొండ మహానంద ఆధ్వర్యంలో గ్రామంలో సీడిఆర్ వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు ఆరగొండ సంగప్ప, వార్డు సభ్యులు రాయికోటి మల్లేశం, తలారి రజినీకాంత్, యువ నాయకులు శంకర్, శ్రీనివాస్, కుమార్, నర్సింలు, దొడ్ల అనిల్, విష్ణు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



**వెల్దండ,మార్చి 08,మన సాక్షి:**

గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని వార్డు సభ్యులు గోపిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని చొక్కన్నపల్లి గ్రామంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాఘవరెడ్డి సహకారంతో డాక్టర్ శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్ సుమారు 80 మందికి పైగా బిపి, షుగర్, థైరాయిడ్ టెస్టులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం, అజాగ్రత్త వహిస్తారని వారికి అవగాహన కల్పించేందుకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్, నాయకులు శశిధర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చల్ల వెంకట్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ద్యాప వెంకట్ రెడ్డి,నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు సన్మానం

**శివంపేట, మార్చి 08, మన సాక్షి:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన శివంపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ ఉద్యోగులకు ఉద్యోగులను సందర్భంగా శాలువాలతో ఘనంగా శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి సన్మానించారు ప్రతి ఒక్కరూ మహిళల పట్ల గౌరవంగా గౌరవించవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు. కానిస్టేబుళ్లు హరిబాబు. విష్ణువర్ధన్. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య..!

**మందమర్రి రూరల్,మార్చి 08,మన సాక్షి:**



మందమర్రి పట్టణంలోని సీఎస్పీ రోడ్డుకు చెందిన ఒక విద్యార్థి, పదో తరగతి పరీక్షల ఒత్తిడిలోనై తాను సరిగ్గా చదవలేకపోతున్నాననే ఆవేదనతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. క్యాతన సత్యనారాయణ కుమారుడు క్యాతన్ తనై(16), సింగరేణి హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడని తెలియజేశారు. ప్రస్తుతం వార్షిక పరీక్షలు దగ్గరపడుతుండటంతో తనై తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యాడు. ఎంత చదివినా తనకు మార్కులు రావేమోనని, కేవలం పాస్ మార్కులు మాత్రమే వస్తాయేమోనని గత కొద్ది రోజులుగా తన తల్లిదండ్రుల వద్ద ఆవేదన వ్యక్తం చేసేవాడు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 05:48 గంటలకు తండ్రి సత్యనారాయణ తనైని నిద్రలేపి చదువుకోమని చెప్పి వెళ్లారు. అయితే, సుమారు 06:45 గంటల సమయంలో కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా, ఇంటి ముందున్న రేకుల షెడ్డు ఇనుప పైపుకు తనై నైలాన్ తాడుతో ఉరివేసుకుని కనిపించాడు. హుటాహుటిన కిందకు దించి చూడగా అప్పటికే తనై మృతి చెంది ఉన్నాడని అన్నారు. సంఘటన స్థలంలో ఒక సూసైడ్ నోట్ (చిత్తు కాగితం) లభ్యమైంది. అందులో "సారీ మమ్మీ, ఐ లవ్ యు డాడీ, సారీ శ్రీనిధి" అని రాసి ఉంది. చదువు విషయంలో పడుతున్న మానసిక ఆందోళన వల్లే తన కుమారుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి

**పెన్ పహాడ్,మార్చి 08,మన సాక్షి:**




మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి జరుగుతుందని, మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందుకు వేయాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న అన్నారు. బాల్య వివాహాలను నివారిద్దాం.

100 రోజుల ప్రచార ఉద్యమంలో భాగంగా ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని అనాజిపురం మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ లో విద్యార్థినులకు బాల్యవివాహాల గురించి వాటి వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంకితభావంతో వ్యవహరిస్తూ విధులను ఆదర్శంగా నిర్వహిస్తున్న ఏఎన్ఎం మామిడి లక్ష్మి, వివోఏ ధనలక్ష్మి, హెడ్ వర్కర్ నూకల నాగమ్మ, వాచ్ ఉమెన్ గ్యార మమతల, సి ఎస్ ఎం సుజాతను పుష్పగుచ్ఛములు, శాలువాలతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ ఎన్జీవో సభ్యురాలు సుజాత, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృధి సాధించాలి



**బిక్కనూర్,మార్చి 08, మన సాక్షి:**

మహిళలు అన్ని రంగాల్లో అభివృధి సాధించాలనీ , బిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామ సర్పంచ్, దేవనబోయిన వాణీ వాసు యాదవు అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా, గ్రామ సర్పంచ్, వాణీ వాసు యాదవు,గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహిళలకు శాలువాతో ఘనంగా ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచు వాణీ వాసు యాదవు మాట్లాడుతూ.... ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర ఎంతో గొప్పది అని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి సిద్ధరాములు, నాయకులు మోహన్ రెడ్డి, శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ధర్మారం, మార్చి 08,మన సాక్షి:**



ధర్మారం మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మారం మండల కేంద్రంలో మహిళ క్యాంటీన్ లో మహిళలను ఘనంగా సన్మానించాం. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారి ఉద్దేశిస్తూ మాట్లాడుతూ, ప్రొద్దున ఐదు గంటలకు లేచి ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించిన మాకు, మమ్మల్ని గుర్తించిన నాయకులకు, శుభాకాంక్షలు తెలియజేశాము. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో, దేవి రాజలింగు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది, ముఖ్య అతిథులుగా, మేడవేణి శ్రీనివాస్, బాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి,విద్య మారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్యాపేట రూరల్,మార్చి 08, మన సాక్షి:**

సూర్యాపేట మండలం బాలెంల గ్రామానికి చెందిన తాడూరి వెంకన్న భార్య తాడూరి భాగ్యమ్మ మృతి చెందగా విషయం తెలిసిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పది వేయుల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్ తొ పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**శంకర్‌పల్లి,మార్చి 08,మన సాక్షి:**



మహిళలు అన్ని రంగాల్లో రాణించి సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళ దినోత్సవం అని శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన మహిళలు అన్నారు. ఆదివారం పట్టణానికి చెందిన ఆడపడుచులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని వేదిక రెస్టారెంట్ లో ఘనంగా జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ మార్పు అనేది ఇంటి నుంచి ప్రారంభం కావాలని అన్నారు. పురుషులు, స్త్రీల కంటే ఎందులోనూ ఎక్కువ కాదన్నారు. కుటుంబానికి మూలం మహిళ అని పేర్కొన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి



**కేతేపల్లి,మార్చి 08,మన సాక్షి:**

మహిళలు లేనిది మనుగడ లేదని, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కేతేపల్లి ఎంపీడీవో జి. నాగలక్ష్మి అన్నారు. కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఎంపీడీవో నాగలక్ష్మి, స్థానిక సర్పంచ్ సంధ్యారాణి, తదితర మహిళలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రజా పాలనలో భాగంగా చెరుకుపల్లి గ్రామంలోని కంపోస్టు( సెగ్రిగేషన్) యార్డును ఆమె పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కార్యదర్శి ఎం.వి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో తల్లిదండ్రులకు పాదపూజ



**నల్లగొండ,మార్చి 08,మన సాక్షి:**

పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన ఎం వి ఆర్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక చిన్న వెంకట ఫంక్షన్ హాల్ లో తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో వేదమంత్రాలు నడుమ శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులకు చిన్నప్పటి నుండే గౌరవం కలిగే విధంగా విద్యార్థులతో పాదపూజ నిర్వహించి మంచి సంస్కారం విలువలు నేర్పుతున్న విద్యాసంస్థలు అభినందించారు. ఎం వి ఆర్ విద్యాసంస్థల చైర్మన్ కొలనుపాక రవికుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మారుతున్న విద్యార్థులధోరణి సక్రమ మార్గంలో పెట్టి తల్లిదండ్రుల పైన గౌరవం, కుటుంబ బాంధవ్యాలను పెంచే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్ముల మోహన్ రెడ్డి మంత్రి పిఏ మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పీటిసి ఒంగోలు లక్ష్మయ్య, కరెస్పాండెంట్ శ్రీమతి గీత రవికుమార్ ప్రిన్సిపాల్ మేరెడ్డి రఘునందన్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామి జాతర ఉత్సవాలు

**శివంపేట,మార్చి 08,మన సాక్షి:**

శివంపేట మండలంలోని సెకండ్ల పూర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమై ప్రతి సంవత్సరంలో నిర్వహించే జాతర ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఆదివారం నిర్వహించిన జాతర ఉత్సవాలు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళల భక్తులు వచ్చి గుండంలో స్థానాలను ఆచరించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ని దర్శించుకుని పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు తమ తమ మొక్కలను కూడా చెల్లించుకున్నారు లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నారు భక్తులకు మౌలిక సదుపాయాలు లను దేవస్థానం ప్రధాన అర్చకులు ధనంజయ శర్మ అన్ని ఏర్పాట్లు నిర్వహించారు భక్తులు స్వామి వారికి హోమాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం నిర్వాహకులు నరసింహారెడ్డి పూజారులు విద్యాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో గ్రామాల్లో నీటి సమస్యను పరిష్కరించాలి



**శివంపేట,మార్చి 08,మన సాక్షి:**

వేసవిలో దృష్టి పెట్టుకొని గ్రామాల్లో నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ సభ్యులకు శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ సూచించారు మండల కేంద్రమైన శివంపేట ఎంపీపీ కార్యాలయంలో రెండో విడతలో భాగంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సభ్యులకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారికి ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లను ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ప్రధానం చేశారు గ్రామాల్లో నీటి సమస్యలు పరిసరాల పరిశుభ్రత కోసం పంచాయతీ సభ్యులు గ్రామాల్లో కీళ్ల పాత్ర వహించవలసిన అవసరం ఉన్నదని కూడా వారు సూచించారు ఈ శిక్షకులు శంకర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి శ్రీధర్. ఉప సర్పంచ్ నాగనోల ఆంజనేయులు. ఉప సర్పంచ్ ఏనుగు ప్రభాకర్ రెడ్డి. పాము బండ గ్రామపంచాయతీ సభ్యులు నాగనోళ్ల ఆంజనేయులు. దుబ్బ బాలమణి నీరుడు శ్రీకాంత్. కుమ్మరి యాదమ్మ ఎర్ర శ్రీనివాస్. గ్రామ పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి వందనం

**మందమర్రి, మార్చి 08,మన సాక్షి:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందమర్రి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రోజు మహిళా పోలీసులను గౌరవిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మహిళా పోలీసుల సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా కొనియాడారు.స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్‌కు ఎస్ఐ జి. నరేష్ మరియు ఇతర సహచర సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా సన్మానించారు. మహిళా సిబ్బందికి అన్ని వేళలా అండగా ఉంటామని స్టేషన్ అధికారులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ మజీద్ ఖాన్ స్టేషన్ రైటర్, కానిస్టేబుళ్లు హోమ్ గార్డ్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుడి చెల్లి పెళ్లికి ఆర్థిక సహాయం

**సూర్యాపేట,మార్చి 08,మన సాక్షి:**



స్నేహితత్వానికి నిదర్శనంగా ఓ యువకుడి చెల్లి పెళ్లికి స్నేహితులు కలిసి ఆర్థిక సహాయం అందజేసి మానవ త్వాన్ని చాటుకున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్‌కు చెందిన ఓ యువకుడు తన చెల్లి వివాహం మహిళా దినోత్సవం సందర్భంగా జరుగుతుందని స్నేహిత ులకు తెలియజేయగా, వారు వెంటనే స్పందించి సహాయం అందించారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి ప్రణీత్ ఆధ్వర్యంలో జుబేర్, నగేష్, నజీర్, దయాకర్, అరవింద్, రమేష్, రవిశంకర్, ఖయ్యూం తదితరులు కలిసి పెళ్లి ఏర్పాట్ల కోసం రూ: 61,116 ఆర్థిక సహాయాన్ని శనివారంరాత్రి అందజేశారు. ఈ నిధులతో పెళ్లికి అవసరమైన స్టీల్ సామానులు, బట్టలు మరియు ఇతర అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు సహకారం అందించారు.

## ఆర్టీసీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



**సూర్యాపేట,మార్చి 08,మన సాక్షి:**

విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు తీసుకువచ్చి,ఆర్టీసి లో ప్రైవేట్ కార్పొరేట్ విధానాలపై పోరాటాలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సుకు ఆర్టీసీ కార్మికులు, విద్యార్థులు మేధావులు, ప్రజలు పాల్గొనాలని టిఎస్ఆర్టిసి స్టాఫ్ ఒ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు.స్థానిక సూర్యపేట డిపో ముందు రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఆర్టీసీ తీవ్ర ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటుందని ఎం వి యాక్ట్– 2019 ద్వారా ప్రైవేటు అక్రమ రవాణా విపరీతంగా పెరిగిందని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. “పులి మీద పుట్రలా” ఇప్పుడు విద్యుత్ బస్సుల విధానంతొ ఆర్టీసీలు,ప్రజలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉత్పనమైనదని కార్మికుల యొక్క ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పిచ్చయ్య,రవి,భాను, పూర్ణచందర్,సైదులు, నరసింహ మధుసూదన్,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి గుట్ట పై రథోత్సవం

**చింతపల్లి,మార్చి 08, మన సాక్షి:**



దైవచింతనతో మానసిక ప్రశాంతత నెలకొంటుందని ఉంటుందని ప్రతి ఒక్క భక్తుడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డిలు అన్నారు. ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల వెంకటేశ్వర నగర్ గ్రామంలో 250 సంవత్సరాలకు పైగా నెలకొల్పబడిన శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను పురస్కరించుకుని జరుగుతున్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు రథాన్ని యువకులతో కలిసి లాగారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ ఆలయ కమిటీ డైరెక్టర్ల వారికి ఘనంగా సన్మానం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవం కమిటీ నిర్వాహకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఎరుకల వెంకటయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, అంగిరేకుల గోవర్ధన్,మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్, స్థానిక సర్పంచ్ కాశిగోని వెంకటయ్య, ఉప సర్పంచ్ ఎండి ఖలీల్ బేగ్, గొడకొండ్ల వార్డు సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్లు, నాంపల్లి సీఐ, చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, యాచారం ఎస్ఐ, పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తడి- పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం

**వెల్దండ,మార్చి 08,మన సాక్షి:**



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం వెల్దండ మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో తడి పొడి చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 3వ రోజు చెత్త సేకరణకు బుట్టలను సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ సిబ్బందికి అందజేయాలని కోరారు. అనంతరం సిగ్రిగేషన్ షెడ్డు ను సందర్శించి సేంద్రియ ఎరువుల తయారీపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్, పురుషోత్తం చారి, గోసుల కొండయ్య, రంగనాథం, మారేపల్లి శ్రీను, బాధపెల్లి రమేష్, సిర్పనగండ్ల శేఖర్, ఈదులపల్లి వెంకటయ్య , పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు




**గరిడేపల్లి,మార్చి 08,మన సాక్షి:**

గరిడేపల్లి మండల కేంద్రంలో మహిళా సమాఖ్య సెర్ప్ కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు వీర కుమారి, ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల సమాఖ్య ఓబీ,ఈసీ మెంబెర్స్ సమావేశం పెట్టి ఈ మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా సమైక్య సభ్యులందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో ఏపీఎం అజయ్ నాయక్, సీసీలు సైదులు, సుజాత, కోశాధికారి రజియా, కార్యదర్శి గంగమ్మ, దుర్గ, కవిత, స్వరూప, బులక్ష్మి, వెంకటమ్మ, లక్ష్మి, రాధికా మరియు వివిధ గ్రామ నుచి వచ్చిన సంఘం బంధం లీడర్లు పాల్గొన్నారు,

# పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

**కేతేపల్లి,మార్చి 08,మన సాక్షి:**



కేతేపల్లి మండల కేంద్రంలో ఇటీవల పెంచినటువంటి వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహిళలు రోడ్డుపై నల్ల జెండాలతో కట్టెల పొయ్యితో వంట చేస్తూ ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతా ఉంది దేశ ప్రజలు కొనుగోలు శక్తి తగ్గి నిత్యవసర వస్తువుల కొనలేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు.వెంటనే పెంచినటువంటి గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, సిపిఎం పార్టీ మండల నాయకులు వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య, శివ, కోదాటి లువీజు ,చింతపల్లి రాధిక ,కోదాటి వాణి, సుదీప్తి, సప్పిడి వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణం



**సూర్యాపేట రూరల్,మార్చి 08, మన సాక్షి:**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెం శ్రీవెంకటేశ్వర ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని కనుల వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి ఇంతవరకు ఈ దేవాలయంలో కళ్యాణం జరగలేదని, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ఎల్గూరి ఇంద్రర , వీరయ్యగౌడ్ , దాతల సహకారంతో ఇంత ఘనంగా కళ్యాణం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పరిసర ప్రాంతాల నుంచి అధికంగా భక్తులు తరలిరావడంతో ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గుర్రం వినాయక్ రెడ్డి, నంద్యాల ప్రేమ్ కరణ్ రెడ్డి, సోమిరెడ్డి రాంరెడ్డి, కౌన్సిలర్ కొనతం రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎలగబోయిన మధు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ నంది అవార్డు గ్రహీత పాపిరెడ్డికి సన్మానం



**సూర్యాపేట,మార్చి 08,మన సాక్షి:**

మెఘ హెల్పింగ్ ఫౌండేషన్,మేఘ ఈవెంట్స్ హైదరాబాద్ వారు ఉగాది సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డుల కార్యక్రమం ఏర్పడడం జరిగినది.అందులో భాగంగా యోగా ద్వారా ఎంతో మందికి ఆరోగ్యాన్ని ప్రసాదించిన సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం వ్యవస్థాపకులు, యోగా గురువు చాడ పాపి రెడ్డి కి గోల్డెన్ నంది అవార్డు ప్రకటించి సత్కరించడం జరిగినది.ఈ అవార్డును పురస్కరించుకొని ఆదివారం సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా సాధకులు యోగా గురువు చాడ పాపిరెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార్ సంస్థ జిల్లా నిర్వాహకురాలు కడారి సరళ , రిటైర్డ్ ఆర్ ఐ శ్రీపాద భాస్కర చారి, బ్రాహ్మణ కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి కట్టెకోల పూర్ణచంద్ర రావు , గోరెంట్ల శ్రీనివాస్, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, శ్రీదేవి, రవీంద్ర చారి,వీరశేఖర్, బాలకృష్ణ, బాణాల శ్రీనివాస్, మమత, మంజుల, పద్మ, రజిత, సరిత సుజాత ధనలక్ష్మి, లక్ష్మి దివ్య,సామ్రాజ్యం, రవి కుమార్, మురళీకృష్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కేతేపల్లి,మార్చి 08,మన సాక్షి:**

కేతేపల్లి మండల కేంద్రంలో కేతపల్లి ప్రగతి మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మహిళలందరూ ఆనందోత్సవాలతో పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ప్రగతి మహిళా మండలి అధ్యక్షురాలు ఆవుల నిర్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు అక్కినపల్లి ఉమ, కాకుమాను సునీత, పోలిశెట్టి సునీత, అవ్వారి అంతోనమ్మ, అంగన్వాడీ టీచర్ బంధనాదం ఫాతిమా, వార్డు మెంబర్స్ మారగొని అనిత సైదులు, అయితే గోని విజయలక్ష్మి వెంకట్,మార్కెట్ డైరెక్టర్ బయ్య ముత్తయ్య, ముత్తమ్మ, ఉప్పుల ఎల్లయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోడులో ఉచిత వైద్య శిబిరం

**గరిడేపల్లి,మార్చి 08,మన సాక్షి:**



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మిర్యాలగూడలోని శ్రీ అక్షిత లాప్రోస్కోపిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం పొనుగోడు గ్రామంలో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కటికం వేణు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కటికం వేణు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పేద ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, ఉచితంగా వైద్య పరీక్షలు మరియు మందులు పంపిణీ చేస్తున్న శ్రీ అక్షిత హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపీనాథ్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ అక్షిత రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 100 మందికి పైగా గ్రామస్తులకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కటికం ఆషా రమేష్ గ్రామ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, ప్రాక్టీషనర్స్ మంగ సతీష్, మల్లికటి శ్రీనివాస్, నరసింహస్వామి, ప్రేమ్ హాస్పిటల్ సిబ్బంది కందుల ప్రవీణ్,నాగరాజు, అరుణ కుమారి, వేణు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్మలచెరువు గ్రామానికి బస్సు సౌకర్యం

**గరిడేపల్లి,మార్చి 08,మన సాక్షి:**



గరిడేపల్లి మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లటానికి ప్రయాణానికి ఎంతోకాలంగా బస్సు సౌకర్యం లేక ప్రజానీకం విద్యార్థులు మహిళలు వృద్ధులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో, ఎక్స్ ఎల్ జి బచ్చు సైదయ్య, సహకారంతో తెలంగాణ ఆర్ టి సి నల్గొండ రీజినల్ మేనేజర్ కొనతం జాన్ రెడ్డి ని కలిసి మా గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించగలరని కోరగా వారు మంచి హృదయంతో స్పందించి మిర్యాలగూడ డి ఎం డిపో మేనేజర్ కి చెప్పి మా విన్నపాన్ని స్వీకరించి మిర్యాలగూడ నుండి మఠంపల్లి వరకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, మూడు ట్రిప్పులు బస్సు సౌకర్యం కల్పించినందుకు రీజినల్ మేనేజర్ గౌరవ కొణతం జాన్ రెడ్డికి మరియు మిర్యాలగూడ డి.ఎం కు సర్పంచ్ బచ్చలకూరి శీను, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా ఈ యొక్క బస్సు సౌకర్యాన్ని గ్రామ ప్రజలు తో పాటు మఠంపల్లి వరకు ఉన్న వివిధ గ్రామాల ప్రజలు కూడా దీనిని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీకి మంచి లాభాలు వచ్చే విధంగా గ్రామ ప్రజలను కోరారు

# మహిళ సంఘ భవనానికి శంకుస్థాపన



**మోతే,మార్చి 08,మన సాక్షి:**

కోటి మహిళలకు కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని సర్వారం గ్రామంలో 10 లక్షల వ్యయశీతో చేపట్టిన మహిళ సంఘాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదే విధంగా మండల సోదరీమణుల అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామ సర్పంచ్ మూడ్ నగేశ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున గ్రామంలో మహిళా సంఘాల భవనం శంకుస్థాపన చేసుకోవడం సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్సా మలసు ఏలూరు వెంకటేశ్వరావు పురుషోత్తం రావు వెంకన్న పులి ఈదయ్య లచ్చు గురుకృష్ణ బాలాజీ తదితరులు పాల్గొనారు.

# గద్దర్ కూతురికి ఘన సన్మానం

**వెల్దండ,మార్చి 08,మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ కుమార్తె వెన్నెలను పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ కేశ మల్ల అనుషా కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దాపూర్ చౌరస్తాలో ఘనంగా సన్మానించారు. కల్వకుర్తిలో జరిగే గద్దర్ విగ్రహావిష్కరణకు బయలుదేరుతున్న వెన్నెలను మార్గ మధ్యలో పెద్దాపూర్ గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

# హామీ నిలబెట్టుకున్న బిజెపి నాయకులు భరత్ నాయక్ ..!

**తుంగతుర్తి,మార్చి 08, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో పదో వార్డు కౌన్సిలర్ గా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన నాయకులు ఇచ్చిన హామీని విస్మరిస్తున్నా ఈ రోజుల్లో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు మహిళల కోసం రోడ్డు వేయించిన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి భూక్య భరత్ నాయక్. వివరాల్లోకి వెళితే తిరుమలగిరి మున్సిపాలిటీ కి గత నెల ఫిబ్రవరి 11న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవ వార్డు నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన భూక్య భరత్ నాయక్ ఆ వార్డులో ఉన్న రాముని బండ తండా నుండి ఈదుల తండా వరకు గల రెండు కిలోమీటర్ల మట్టి రోడ్డు వేయించవలసిందిగా స్థానిక మహిళా ఓటర్లు కోరగా ఎన్నికలు పూర్తి కాగానే తాను ఓడిన గెలిచిన తప్పకుండా రోడ్డు వేయిస్తానని బిజెపి అభ్యర్థిగా ఉన్న భూక్య భరత్ నాయక్ హామీ ఇచ్చారు. పోలింగ్ ముగిసింది ఫలితాలు వెలుపడ్డాయి. బిజెపి అభ్యర్థి భరత్ నాయక్ ఓడిపోయారు. అయినప్పటికీ కూడా మహిళా ఓటర్లను ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు బిజెపి అభ్యర్థి యువ నాయకులు భూక్య భరత్ నాయక్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం 8 ట్రాక్టర్లు రెండు జెసిబిలు రెండు డోజర్లు సొంత ఖర్చులతో సుమారుగా 70 వేల రూపాయలు సొంత నిధులు ఏర్పాటు చేసుకొని ఖర్చు పెట్టి మహిళల కోసం ఈదుల పర తండా నుండి రాముని బండ తండా వరకు గల రెండు కిలోమీటర్ల రోడ్డును మట్టి రోడ్డు వేయించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వైదీన్ దయాల్, మేడ బోయిన యాదగిరి, మూల వెంకట్ రెడ్డి, వాటం బాలరాజు, అంబటి మహేష్,బీజేపీ అభ్యర్థి భూక్య భరత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పివి వ్యాక్సిన్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్..!



**నల్లగొండ, మార్చి 08,మన సాక్షి:**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 14నుండి 15 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం ప్రభుత్వ కేంద్ర ఆస్పత్రిలో బాలికలకు హెచ్ పి వి వాక్సికేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మొదటి దశలో 21 వేల మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు.

వారికి తల్లిదండ్రుల సమక్షంలో టీకా వేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ద్వార క్యాన్సర్) నుండి రక్షణ పొందవచ్చని చెప్పారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల బాలికలు ఆరోగ్యం గా ఉంటారు క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు మహిళలు స్ట్రాంగ్ గా ఉంటే సమాజం బాగుంటుంది మహిళలు ముందుజాగ్రత్తగా వ్యాక్సిన్ వేసుకోవడం చాలా మంచిదని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ డిప్యూటీ అధికారి వేణుగోపాల్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరిడెంట్ నగేష్ ఆర్ ఎమ్ఓ మహేష్. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,42 కార్పొరేటర్ నాగలక్ష్మి 41 కార్పొరేటర్ వేణుగోపాల్ రెడ్డి 20 కార్పొరేటర్ అల్లి సుభాష్ డాక్టర్ పుల్లారావు డాక్టర్ రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డికి సన్మానం



**వెల్దండ,మార్చి 08,మన సాక్షి:**

వెల్దండ మండల కేంద్రం లోని రాగాయిపల్లి గ్రామంలో ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి, సిడబ్ల్యుసి శాశ్వత ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డిని బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్, ఉప సర్పంచ్ రామకృష్ణలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నూతనంగా గెలిచిన సర్పంచులు అభివృద్ధి పనులు చేసి, గ్రామాన్ని అభివృద్ధి పరిచి ప్రజల మన్ననలను పొందాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ కుమార్తె వివాహానికి హాజరైన తదనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, నేలపట్ల నరేందర్ రెడ్డి, నాయకులు బ్రహ్మాచారి, బోజచారి, శ్రీనివాస చారి,యువ నాయకులు రామాంజనేయులు, వినోద్, వెంకట్రావు, కొర్ర శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం



**గుర్రంపోడు, మార్చి 08,మన సాక్షి:**

మండలంలోని శాకాజిపురం గ్రామానికి చెందిన అందుగుల శ్రీను ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.ఈ విషయం తెలుసుకున్న శాకాజిపురం గ్రామ సర్పంచ్ గంగలి కృష్ణ ఆదివారం బాధితుడిని పరామర్శించారు. శ్రీను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బాధితుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, తన వంతు సహాయంగా రూ. 5,000/- నగదును ఆర్థిక సాయం కింద అందజేశారు. ఈ క్లిష్ట సమయంలో గ్రామ ప్రజలు కూడా మానవత్వంతో స్పందించి బాధితుడికి మద్దతుగా నిలవాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాల్వాయి శ్రీను, మాజీ విఆర్ఓ బుడిగపాక చంద్రయ్య, ఎస్.వి మార్బుల్స్ యజమాని పాల్వాయి సైదులు, ముక్కమల్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు ప్రారంభం



**మోతె మార్చి 08, మన సాక్షి:**

గ్రామాలలో సీసీ రోడ్లు వేయడంతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని నామవరం రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామాలలో నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యపడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచులు కోల లింగయ్య దైద శ్రవణ్ కుమార్ ఉపసర్పంచ్ లు తాటికొండ సుజిత్ రెడ్డి వార్డు సభ్యులు కారింగుల లింగమూర్తి బట్టిపల్లి సైదులు మండవ శ్రీనివాస్ జనయ్యా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొనారు.

## గ్రామ సభలో ఈజీఎస్ పనుల పై సమీక్ష



**తుంగతుర్తి,మార్చి 08, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని దేవుని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీలో గత పోయిన సంవత్సరం 2024-25 సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు ఈజీఎస్ ద్వారా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సామాజిక ఆడిట్ నిర్వహించారు. నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు స్వాతి మరియు పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో గత సంవత్సరం గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిధులు వినియోగం వంటి అంశాలను గ్రామ ప్రజల సమక్షంలో వివరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై గ్రామ ప్రజలకు పూర్తి సమాచారం అందించి వాటి అమలుపట్ల ప్రజల అభిప్రాయం సూచనలు స్వీకరించి అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా జరుగుతున్నాయని అంశాలపై కూడా చర్చించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేయగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టెక్నికల్ అసిస్టెంట్ పలువురు ఎంపీడీవో సిబ్బంది వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీ ఎన్నిక




**శాలిగౌరారం,మార్చి 08,మన సాక్షి:**

సుశ్రుత గ్రామీణ ప్రథమ చికిత్స వైద్యుల శాలిగౌరారం మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులు పోలేపాక నవీన్ కుమార్,ప్రధాన కార్యదర్శి గైగుల్ల రమేష్ కుమార్,ఉపాధ్యక్షులుగా మధు, శ్రీనివాస్ గౌడ్,ప్రచార కార్యదర్శిగా రాచకొండ యల్లస్వామీ గౌడ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం ఉంచి ఎన్నుకున్న గ్రామీణ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ప్రాక్టీషనర్స్ వీపూరి పరంకుశం, జబ్బారు, అంతయ్య,మాద వెంకన్న గౌడ్,దునక వెంకన్న గౌడ్, బండారు ధనుంజయ గౌడ్, శ్రీనివాస్, మహేష్ తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**నల్లగొండ, మార్చి 08,మన సాక్షి:**

పట్టణంలోని హీరో బైక్ షోరూంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళలు తమ అనుభవాలు తమ కష్టసుఖాలను వివరించారు. ముఖ్య అతిథిగా 48 వ డివిజన్ కార్పొరేటర్ యామా కవిత దయాకర్ పాల్గొని కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగి ఉండాలని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వ్యాపార పరంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం యాజమాన్యులు యాజమాన్యం గట్టు వెంకన్న, గట్టు రాంప్రసాదులు మాట్లాడుతూ తమకు జిల్లాలో 10 బ్రాంచ్ లు ఉన్నాయని అందులో 200 మంది వర్కర్స్ పనిచేస్తున్నారని ఇందులో దాదాపు 50 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం మహిళా ఉద్యోగులు అమరేశ్వరి, ప్రియాంక, శైలజ, సైదులు, సాయి, మహిళలు, సోమా హైమావతి, మురారిశెట్టి నందిని, సంతోషిని, మాధవి, పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి మహిళా సాధికారత ప్రమాణికం



**సూర్యాపేట రూరల్, మార్చి 08, మన సాక్షి:**

సమాజాభివృద్ధికి మహిళా సాధికారత ప్రమాణికమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏలగబోయిన మధు అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయినిగూడెం 11 వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఎల్గూరి ఇందిరను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా మహిళా దినోత్సవం




**నాగార్జునసాగర్, మార్చి 08,మన సాక్షి:**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నందికొండ పురపాలక సంఘంలో మహిళలను మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చైర్ పర్సన్, మహిళా కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, పారిశుద్ధ్య సిబ్బంది మరియు మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, వారు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ మహిళల లేనిదే సృష్టి లేదని, మహిళలే సృష్టికర్తలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాజా ప్రసాద్,4వ వార్డ్ కౌన్సిలర్ మంద గౌతమి రఘువీర్ (బిన్నీ), 5వ వార్డు కౌన్సిలర్ పి .బాబు రావు,6వ వార్డ్ కౌన్సిలర్ శ్రీచందూలాల్ నాయక్ , 7వ వార్డ్ కౌన్సిలర్ యం.జానకి , 8వ వార్డు కౌన్సిలర్ నకరేకంటి రమణ ,11 వ వార్డ్ కౌన్సిలర్ పగడాల నాగరాజు , స్వయం సహాయక సంఘాల మహిళలు, రిసోర్స్ పర్సన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు



**మోతే,మార్చి 08, మన సాక్షి:**

కోదాడ శాసనసభ్యురాలు నల్లమల ఉత్తమ్ పద్మావతి రెడ్డికి హుజూర్ నగర్ వారి గృహంలో ఊర్లుగొండ సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన. అనంతరం పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. వీరి వెంట మాజీ జడ్పీటీసీ మాతృ నాయక్ ఉపసర్పంచ్ లంజాపల్లి శరత్ మండల నాయకులు సమ చిన్న వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా కారాగారంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**నల్లగొండ,మార్చి 08,మన సాక్షి:**

జిల్లా కేంద్రంలోని కారాగారంలో రాష్ట్ర జైలుల శాఖ డిఐజి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని, ఘనంగా నిర్వహించారు. జైలు సూపరింటెండెంట్ కూన ఆనందరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ మహిళా ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఎదురైన కష్టాలు, జరిగిన తప్పిదాల వల్ల నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. జైలు సూపరింటెండెంట్ కూన ఆనందరావు మాట్లాడుతూ కారాగారాలు కేవలం శిక్షించే స్థలాలు మాత్రమే కాకుండా, ఖైదీలలో మార్పు తీసుకువచ్చే పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా ఖైదీల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జైలర్ వెంకట్ రెడ్డి, సుబ్బరాజు పోలీసు సిబ్బంది సైదులు, జయప్రకాష్ రెడ్డి, గణేశ్, సురేష్, శ్రావణ్, కర్ణాకర్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**తుంగతుర్తి,మార్చి 08, మన సాక్షి:**

తుంగతుర్తి మండల పరిధిలోని రిటైర్డ్ ఉపాధ్యాయ భవనంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు పలవరం సంతోష్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండలంలోని పలువురు మహిళ మనులను ఘనంగా సన్మానిస్తూ వారికి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు. మహిళా దినోత్సవంలో సన్మానం పొందిన వారు డాక్టర్ సంతోషి. ఆర్యవైశ్య అధ్యక్షులు జి అరుణ ఆర్యవైశ్య కార్యదర్శి వి అనూష మండల మహిళా సంఘాల అధ్యక్షురాలు జమున కరాట మాస్టర్ అరుణ సిస్టర్ భారతి. గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా పలువురు లైన్స్ క్లబ్ ప్రతినిధులు పులుసు వెంకన్న తల్లాడి కేదారి గుండా గాని రాము ఓరుగంటి సుభాష్ శ్రీనివాస్ గిరి టైలర్. దాస్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ పప్పుల వెంకన్న పలువురు లైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం

## - ఎమ్మెల్సీ సమక్షంలో భారీగా చేరికలు

**గుర్రంపోడు, మార్చి 08,మన సాక్షి:**

గుర్రంపోడు మండల పరిధిలోని చామలేడు గ్రామం శనివారం రాత్రి రాజకీయంగా ఒక్కసారిగా వేడెక్కింది. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) బలోపేతమే లక్ష్యంగా జరిగిన ఒక భారీ బహిరంగ సభలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, చామలేడు దోటి శ్రీను సమక్షంలో పార్టీలో చేరారు. నూతనంగా చేరిన వారికి ఎమ్మెల్సీ ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా రైతాంగానికి సాగునీటి విషయంలో జరుగుతున్న అన్యాయంపై శాసనమండలిలో గళం విప్పుతానని స్పష్టం చేశారు. పేదలు, కార్మికులు మరియు బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి సీపీఐ నాయకులు, మండల కార్యదర్శి, స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ కార్యకర్తలు దోటి శ్రీను, సిలువేరు యాలాద్రి, పగిడిమర్రి బిక్షపతి,దాము



లింగస్వామి, ఆవుల సైదులు, జక్కల శ్రీకాంత్,దోటి తరుణ్, పగడాల ముత్యం,పగడాల అంతమ్మ, పగడాల రమేష్,దోటి వల్లమ్మ ,పగిడిమర్రి కవిత,పగడాల నరసింహ,సంగెం విష్ణు, కట్ట నాగరాజు,కొప్పోజు శంకరాచార్య, పగడాల కిరణ్ కట్ట నాగరాజు, పగిడిమర్రి రాములమ్మ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణం...కమనీయం

**చింతపల్లి,మార్చి 08,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ గొడకొండ్ల గ్రామంలోని శ్రీ శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగ పద్మావతి సమేతంగా గుట్టపై గత మూడు రోజులుగా స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహింప బడుతున్నాయి. అందులో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ వేణుగోపాల స్వామి దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం వేద బ్రాహ్మణులచే మంత్రోచ్ఛరణల నడుమ అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా మేల వాయిద్యాలతో ఆలయ కమిటీ నిర్వాహకులు, డైరెక్టర్లు, గ్రామ పెద్దలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేసి స్వామివారి కళ్యాణాన్ని కనులారా విందంగా తిలకించారు. ఉదయం హోమ కార్యక్రమాలతో ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు గంటల వరకు స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ దంపతులు, స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య దంపతులు, డైరెక్టర్లు, మాస మంజుల భాస్కర్దంపతులు,మద్దెల కృష్ణ గౌడ్ దంపతులు,హరి ప్రసాద్ దంపతులు, కోడి దూటి జంగయ్య, ఆంజనేయులు, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ ఆంగిరేకుల గోవర్ధన్, వేణుగోపాల స్వామి గుడి మాజీ చైర్మన్ అంగిరేకుల గోపాల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మిర్యాలగూడ, మార్చి 08, మన సాక్షి:**

మిర్యాలగూడలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిఐటియు నాయకులు డబ్బికార్ మల్లేష్ ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐడిడబ్ల్యు నాయకురాలు అరుణ, పాదూరి గోవర్ధన, ఊర్మిళ, పూలమ్మ,ప్రమీల, సైదమ్మ, పార్వతి, రాంబాయి, వివిధ సంఘాల నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, చౌగాని సీతారాములు, నాగయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మిర్యాలగూడ, మార్చి 08, మన సాక్షి:**

పట్టణంలోని ఎండిఓ ఆఫీస్ రైతు వేదిక ప్రాంగణంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత,ఎస్సీ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ దాక్షిణారెడ్డి, లాయర్ శ్రీదేవి,హెడ్మాస్టర్ అరుణ, గాయని, ఝాన్సీ హెడ్మాస్టర్, వార్డెన్ మంజుల, శిరీష,కల్పన,లలిత జానకమ్మ సైదమ్మ నాగలక్ష్మి యశోదమ్మ మహిళా సంఘం నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి , జాజుల లింగం గౌడ్, బీసీ నాయకులు, చేగొండి మురళి యాదవ్,బంటు వెంకటేశ్వర్లు, కొర్ర పిడత సురేష్ యాదవ్, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, సత్య ప్రకాష్ నాయుడు, సుధీర్,ఎమ్మార్పీఎస్ నాయకులు మొండి కత్తి లింగయ్య పాల్గొని..కేక్ కటింగ్ చేసి,మహిళా సంఘం నాయకురాళ్లకు శాలువాతో సన్మానించారు.

# మోకాళ్ల పై నిలబడి బీ.ఆర్.ఎస్ నాయకుల నిరసన

**తుంగతుర్తి,మార్చి 08, మన సాక్షి:**



తుంగతుర్తి మండలంలో బండరామారం నుండి గుండెపురి తారు రోడ్డు వెంటనే మంజూరి చేయాలి అని బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మోకాళ్లపై నిరసన తెలిపారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రతిపాదనలు కూడా పంపడం జరిగింది అని మారిన రాజకీయ పరిణామాల్లో రాష్ట్రం లోఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఈ రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. తుంగతుర్తి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి వందల వేల కోట్లు తీస్తున్నామని చెప్పిన ఎమ్మెల్యే మందుల సామేలు మీరు చెప్పే కోట్ల రూపాయలఅభివృద్ధిలో మా బండరామారం,గుండెపురి రోడ్డు మంజూరి చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ నాయకులు ఆకారపు భాస్కర్, కొల్లూరి మహేందర్, కోటమర్తి సైదులు,కోరుకొప్పుల వెంకన్న, కోరుకొప్పుల ఉప్పలయ్య, భైరోజు సోమ నరసయ్య,గడ్డం సూరయ్య, పొదిలి కిష్టయ్య, యమా రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**వేములపల్లి, మార్చి 08, మన సాక్షి:**

మండలంలోని రావులపెంట గ్రామంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,9వ వార్డు మెంబర్ పురాణపు సైదులు ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చింతపల్లి నాగరాజు, మహిళలు, యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమయే..అభివృద్ధికి మూలం..!

**మిర్యాలగూడ, మార్చి 08, మన సాక్షి:**




కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడెం ఎన్ఎస్ఎస్ యూనిట్-1,ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం రెండవ రోజు మిర్యాలగూడ మండలం గూడూరు కృష్ణాపురం గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఆదివారం గూడూరు పాఠశాలలో నిర్వహించిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల శ్రమశక్తి ద్వారానే పల్లెల అభివృద్ధి సాధ్యమని గ్రామాల్లో అపరిశుభ్రమైన సమస్యలన్నీ వేగంగా పరిష్కారం కావడానికి విద్యార్థుల సేవలు అమూల్యమని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సత్యం,కళాశాల ప్రిన్సిపల్ భీమర్జున్ రెడ్డి ,నాగరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ శ్రీనివాసరావు,డాక్టర్ స్వప్న, లింగరాజు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

# తిప్పర్తిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**నల్లగొండ, మార్చి 8, మన సాక్షి.**



తిప్పర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.
సర్పంచ్ బద్దం రజిత సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మహిళా వార్డు మెంబర్లు, అంగన్వాడి, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ మహిళా పారిశుద్ధ్య సిబ్బంది, హెల్త్ వర్కర్లు, సమ భావన సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరము సర్పంచు రజిత వివిధ రంగాల లో పనిచేస్తున్న మహిళలను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. పారిశుద్ధ్య కార్మికుల కు చీరలను బహూకరించారు. సర్పంచ్ రజిత మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో వివిధ రంగాలలో ముందంజ వేయాలని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ, వ్యాపార రంగంలో రాణిస్తున్నారు అని ప్రశంసించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రొట్టెల రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు మహిళలు అన్ని రంగాలలో పోటీ పడుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా మహిళలకు ఓటు హక్కు వచ్చిందని అన్నారు. చట్టసభలలో తమ వాటా కోసం మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. చట్ట సభలలో మహిళల కోసం ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల తెలుగులో మహిళలు ఉద్యమ సామర్థ్యాన్ని నిరూపించుకుంటున్నారు. ఉన్నతాధికారులుగా పరిపాలనలో సైతం తమ ప్రత్యేక ముద్ర వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మహిళా వార్డు మెంబర్లు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, మాజీ సర్పంచ్ జాకటి మోష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, వార్డు మెంబర్లు కిన్నెర రవి, తుమ్మల నాగరాజు, లవి శెట్టి లక్ష్మణ్,నలపరాజు శ్రీను, గుండు శ్రీను, నేదునూరి గోపి,వంగూరి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్లే మిగిలాయి.. మగ్గాల జాడేది

సిరిసిల్ల: నేత కార్మికులను యజమానులను చేసి.. వారికంటూ స్థిరమైన ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన వర్కర్ టు ఓనర్ పథకం నీరుగారిపోతోంది. దీని కోసం 2017 బడ్జెట్‌లో అప్పటి ప్రభుత్వం రూ.300 కోట్లు కేటాయించింది. సిరిసిల్ల పట్టణం పరిధిలోని పెద్దూరులో 88.03 ఎకరాల స్థలంలో టీజీఐఐసీ(రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పన సంస్థ) ఆధ్వర్యంలో 50 షెడ్ల నిర్మాణంతో కూడిన వీవింగ్ పార్కును ఏర్పాటు చేశారు. అంతర్గత రహదారులు, నీటిసరఫరా, మురుగు కాలువలు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. పనులు 2023లోనే పూర్తయ్యాయి. అయితే షెడ్లను మూడేళ్లుగా గుత్తేదారు సంస్థ నుంచి పరిశ్రమలు, చేనేత, జౌళిశాఖల అధికారులు ఎవరూ స్వాధీనం చేసుకోలేదు. షెడ్ల మధ్య, అంతర్గత రహదారులపై పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి.

**నిధుల సమస్యతో..**

పథకం రూపకల్పనలో భాగంగా ఒక్క షెడ్డులో ఎనిమిది మంది కార్మికులు, నాలుగు వార్పిన్ యంత్రాలు, ఒక్కో కార్మికుడికి నాలుగు మరమగ్గాలు అవసరమని గుర్తించారు. అర్హుల ఎంపికకు ప్రభుత్వం పట్టణంలోని నేత కార్మికుల జీవన స్థితిగతులపై సర్వే చేసింది. ముందుగా మరమగ్గాలు, వార్పిన్ యంత్రాలు కొనుగోలు చేయాల్సి ఉండగా.. వీటికి సుమారు రూ.100 కోట్లు అవసరమని అంచనా వేశారు. 50 శాతం ప్రభుత్వం, 40 శాతం బ్యాంకు రుణం, మిగిలిన పదిశాతం కార్మికుడి వాటాగా చెల్లించాలని నిర్ణయించారు.

# మదనపల్లిలో సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరి సందడి



**మదనపల్లి, మార్చి 8, మన సాక్షి:**

మదనపల్లి పట్టణం, సిటిఎం రోడ్డులో ఆదివారం ఎంతో వైభవంగా, ఘనంగా ఎస్ఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రముఖ సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరి, ఎమ్మెల్యే షాజహాన్ భాష, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి, జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చల్లా బాబు రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరిని చూసేందుకు వందలాది మంది హాజరు కావడంతో సిటిఎం రోడ్డు స్తంభించింది. కొత్త సందడి నెలకొంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ షాపింగ్ మాల్ ను సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ షాపింగ్ మాల్ ప్రముఖ వస్త్ర దుకాణంగా పేరు పొందింది. మదనపల్లిలో 15వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, భవన యజమాని డాక్టర్ చంద్రమోహన్ శెట్టి, టిడిపి నాయకులు మహబూబ్ ఖాన్ బండి అమర, శ్రీకాంత్ రమేష్ నాగార్జున విష్ణు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువలో వ్యక్తి గల్లంతు..!

## కేసు నమోదు..గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు




**మిర్యాలగూడ,మార్చి 08,మన సాక్షి:**



నాగార్జునసాగర్ ఎడమ కాలువలో వ్యక్తి గల్లంతయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...మండలంలోని తడకమళ్ళ గ్రామ శివారులోని తలుపుల సమీపంలో సాగర్ కాలువలో తన మనవళ్లతో కలిసి కలిసి స్నానం చేస్తుండగా ప్రమాదశాత్తు ఒక వ్యక్తి గల్లంతయ్యాడు. మరో ఇద్దరు యువకులు కొట్టుకుపోతుండగా స్థానికులు కాపాడారు. గల్లంతయిన వ్యక్తి వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన తమ్మిశెట్టి పెద్ద వెంకన్నగా గుర్తించారు. ఈ ఘటన పై వెంకన్న అల్లుడు గంజా లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. గల్లంతయిన వ్యక్తి ఆచూకీ కొరకు గాలింపు చర్యలు చేపట్టినట్టు ఎస్సై పేర్కొన్నారు.

## సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..






సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.


ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.

## ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..







పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

## చుండ్రు సమస్య తగ్గట్లేదా..?







చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయిల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

## ఫిట్‌నెస్ మెరుగుపడితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంథి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్పెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రొటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.


అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

## వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..




వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది.

పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి.

ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

## అల్లం టీ రోజూ తాగితే.. ఈ ప్రయోజనాలు మీ సొంతం..!




మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.